

రాంబొట్ల దేవాలయం వినాయకునికి తొలి పూజలు చేసి హారతులు ఇస్తున్న మంత్రి టీజీ భరత్. హాజరైన మేయర్ బీవై రామయ్య, ఎంపీ నాగరాజు, ఎస్పీ బిందు మాధవ్, మాజీ ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, ఎస్వీ మోహన్‌రెడ్డి



లడ్డూ వేలంపాటలో రూ.2,32,000కు దక్కించుకున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి



విద్యుత్ తీగలను తొలగించుకుంటూ వినాయకులను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు



కలెక్టరేట్ పరిపాలన గణపతికి పూజలు నిర్వహిస్తున్న అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు



విద్యుత్ కాంతులు వెదజల్లుతున్న వినాయక్‌ఘాట్

శోభాయమానం

గణేశ్ నిమజ్జనోత్సవాన్ని నగర వాసులు ఆదివారం కనుల పండువగా నిర్వహించుకున్నారు. వీధివీధినా కొలువైన బొజ్జ గణపయ్యలకు ముందుగా పూజలు నిర్వహించి గణపతి బొప్పా మోరియా అంటూ వాహనాలపైకి చేర్చారు. మంగళ వాయిద్యాలు, డప్పు దరువుల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ పార్వతీ తనయుడిని కేసీ కెనాల్‌కు తరలించిన శోభాయాత్ర రమనీయంగా సాగింది. ఊరేగింపులో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



గంగమ్మ ఒడికి చేరుకుంటున్న గణనాథుడు



ఊరేగింపులో మహిళల స్టెప్‌లు



డీజే పాటలకు యువతుల చిందులు



ఇళ్లలో ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాలను బైకులపై నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు



కొండా రెడ్డి బురుజు వద్ద సాగుతన్న శోభాయాత్ర

- వేడుకగా గణేశ్ నిమజ్జనం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కర్నూలు కల్చరల్: నగరంలోని ఓల్డ్‌సిటీలో రాంబొట్ల దేవాలయం వద్ద మొదటి ఊరేగింపు ఉదయం10.15 గంటలకు ప్రారంభమైంది. స్వామి వివేకానంద యువజన సంఘం వారి విగ్రహానికి అతిథులు పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. రెండవ ఊరేగింపు మధ్యాహ్నం 12 గంటలకు హనుమాన్ జంక్షన్ వద్ద, మూడవ ఊరేగింపు మధ్యాహ్నం 2 గంటలకు కల్లూరు చౌరస్తా వద్ద, నాలుగవ ఊరేగింపు అదే సమయానికి నంద్యాల చెక్‌పోస్టు వద్ద ప్రారంభమయ్యాయి. ఒకటి, రెండు, మూడు ఊరేగింపులు రాజ్‌విహార్ కూడలి చేరుకుని బుధవారపేట, కలెక్టరేట్ మీదుగా వినాయక ఘాట్ చేరుకున్నాయి. వినాయక ఘాట్ వద్ద మధ్యాహ్నం 3:30 గంటలకు వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమం ప్రారంభమయ్యింది. కలెక్టరేట్ పరిపాలన గణపతికి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య, వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, ధ్వజారోహణ, భరత మాత, వినాయక పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని ప్రారంభించారు..

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నిమజ్జనానికి ముందు మధ్యాహ్నం 12 గంటలకు వినాయక ఘాట్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శారదా సంగీత కళాశాల విద్యార్థులు నిర్వహించిన వాతాపి గణపతిం బజే ప్రార్థన గీతం, సూర్య కళా అకాడమీ, లలితా పీఠం కోలాటం, విజ్ఞాన పీఠం చెక్క భజన, వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ వాతాపి గణపతిం, మధు బృందం కర్రసాము, నాట్యవేద కళానిలయం, భార్గవ్‌కుమార్ శిష్య బృందం, రామకృష్ణ పబ్లిక్ స్కూల్ దేవకి గణేశా నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సేవలకు సలాం..

నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం, సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ, కల్కి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ, వీరశైవ లింగం, లలితా పీఠం ఆధ్వర్యంలో తాగునీటి పంపిణీతో పాటు వివిధ సంస్థలు తాగునీటిని భక్తులకు సరఫరా చేశాయి.
– వినాయక ఘాట్ కేసీ కెనాల్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లు సేవలు అందించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో 120 మంది గత ఈతగాళ్లు తెప్పలు, బోట్లలో విధులు నిర్వహించారు. రాబొంట్ల ఆలయం వద్ద వినాయక లడ్డూ ప్రసాదానికి నిర్వహించిన వేలం పాటలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి రూ.2.32 లక్షలు, కృష్ణానగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ ప్రసాదం వేలంలో అబ్బుగొండ భరత్‌కుమార్ రూ.90,116, సెంట్రల్‌ప్లాజాలో నిర్వహించిన వేలంలో రాధిక రూ.20,221 దక్కించుకున్నారు.



నగర వీధుల్లో నిమజ్జనానికి తరలివెళ్తున్న వినాయకులు





డీజే పాటలకు డ్యాన్స్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, నగర కమిషనర్ రామలింగేశ్వర్,



వినాయకఘాట్ వద్ద నిమజ్జనాన్ని తిలకిస్తున్న భక్తులు



భక్తులకు అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

నగర పాలక వినాయకుడి లడ్డూ రూ.25 వేలు



లడ్డూను దక్కించుకున్న సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థలో ఉద్యోగులు ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద పూజలందుకున్న లడ్డూను ఆదివారం వేలం వేశారు. అత్యధికంగా రూ.25 వేలకు పాట పాడి నగరపాలక సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్ లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో మేయర్ బీవై రామయ్య, నగరపాలక కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, నగరపాలక మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ ఇంజినీరు మోక్షగుండం



విశ్వేశ్వరయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పీఆర్ ఇంజినీర్లు



ఆర్‌యూలో మోక్ష గుండం చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్‌యూ అధికారులు

కర్నూలు(అర్బన్): భారతదేశం గర్వించదగిన గొప్ప ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని పంచాయతీరాజ్ ఈఈలు మద్దన్న, రామక్రిష్టారెడ్డి అన్నారు. ఆదివారం జెడ్పీలోని పీఆర్ ఎస్‌ఈ కార్యాలయం విశ్వేశ్వరయ్య భవన్ ఆవరణలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఆర్ క్యూసీ డీఈఈ రవీంద్రారెడ్డి, డీఈఈలు బండారు శ్రీనివాసులు, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, రమేష్‌కుమార్‌రెడ్డి, డిప్లమా ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌస్‌పాషా, ఏఈలు విజయభాస్కర్, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసమూర్తి, మురళీ, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూలో..

కర్నూలు కల్చరల్: మోక్షగుండం జయంతిని పురస్కరించుకుని రాయలసీమ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య తన వృత్తి నైపుణ్యం, నిబద్ధతతో భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఆర్‌యూసీఈ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.హరిప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయంతో అల్లాడిన నగరవాసులు

కర్నూలు న్యూసిటీ: ఆదిదేవుడు వినాయక నిమజ్జన వేడులక వేళ విద్యుత్ అధికారులు నగరవాసులకు నరకం చూపారు. వినాయక నిమజ్జనం చూసేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువలతో కిటకిటలాడిన నగరవాసుల కుటుంబాలు విద్యుత్ అంతరాయంతో ఉక్కిరిబిక్కిరయ్యారు. ఉదయం నుంచి రాత్రి వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వినాయక నిమజ్జన విధుల్లో నిమగ్నమైన విద్యుత్ సిబ్బంది అధికారులు వినాయక ఘాటుకు కూత వేటు దూరంలో ఉన్న ప్రాంతాల్లో గంటల తరబడి సరఫరా లేకపోయినా పట్టించుకున్నపాపాన పోలేదు. దేవనగర్, మద్దూరునగర్, శ్రీరామనగర్, శ్రీలక్ష్మీనగర్, ఆదిత్యనగర్, క్రిష్ణానగర్, అబ్బాస్‌నగర్, తదితర కాలనీలో అప్రకటిత విద్యుత్ అంతరాయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పలువురు వాపోయారు.

వచ్చే నెల 20న రగ్బీ ప్రైజ్ మనీ పోటీలు

కర్నూలు (టౌన్): వచ్చే నెల 20 నుంచి 22వ తేదీ వరకు ఖేలో ఇండియా ఆధ్వర్యంలో రగ్బీ ప్రైజ్ మనీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.రామాంజనేయులు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అండర్–15, అండర్ –18 విభాగాల్లో బాలికలకు, ఆపై వయస్సు వారికి మహి ళల విభాగంలో పోటీలు ఉంటాయన్నారు.

నేడు రచయిత్రి ఆరేపల్లి పుస్తకాల ఆవిష్కరణ

కర్నూలు కల్చరల్: కవయిత్రి ఆరేపల్లి వరలక్ష్మమ్మ రచించిన శ్రీమద్దేవీ భాగవతం–1, 2, రాజశేఖర చరిత్ర, దశకుమార చరిత్రము, పారిజాతాపహరణం పుస్తకాలను సోమవారం ఉదయం 10 గంటలకు పింగలి సూరన తెలుగు తోటలో ఆవిష్కరించనున్నట్లు నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం(నరసం) అధ్యక్షురాలు డాక్టర్ దండెబోయిన పార్వతీ దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇస్కాన్‌లో వామన ద్వాదశి వేడుకలు

కర్నూలు కల్చరల్: ఇస్కాన్ ఆధ్వర్యంలో భగీరథ కాంప్లెక్స్‌లోని పూర్తి జగన్నాథ మందిరంలో ఆదివారం వామన ద్వాదశి వేడుకలు, భగవద్గీత తరగతులు నిర్వహించారు. జగన్నాథ్, బలదేవ్, సుభద్రలను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. హరే రామ హరే కృష్ణ సంకీర్తన చేశారు. తిరుపతి ఇస్కాన్ ఉపాధ్యక్షులు రూపేశ్వర్‌ప్రభు సందేశమిచ్చారు. కర్నూలు ఇస్కాన్ బాధ్యులు రఘునందన సేవక్ ప్రభు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.